| 02 | సంగ్రహణాత్మక మూల్యాంకనం - I (2017 – 18)<br>ప్రథమ భాష – తెలుగు<br>పేపరు – I | A |
|---|---|---|

తరగతి : 9 | (గరిష్ఠ మార్కులు: 40) | సమయం : 2.45 ని||లు

---

సూచనలు :

1. ప్రశ్నపత్రం **బుక్‌లెట్**గా ఇవ్వబడుతుంది.
2. **అన్ని** ప్రశ్నలు బహుళైచ్ఛికముగా ఉంటాయి.
3. **అన్ని** ప్రశ్నలకు జవాబులు **OMR** పత్రం నందు **బ్లూ/బ్లాక్** పెన్‌తో గుర్తించాలి.
4. ప్రశ్నకు సరైన సమాధానాన్ని గుర్తించిన తర్వాత **OMR** నందు ప్రశ్న సంఖ్య ఎదురుగా ఉన్న సరైన వృత్తాన్ని పెన్నుతో పూర్తిగా నింపాలి.

   **ఉదా :-** 1వ ప్రశ్నకు జవాబు 3 అయితే ఇలా పూర్తిగా నింపాలి.

   ① ② ● ④
5. వృత్తంలో ✓, ✗ ఇటువంటి గుర్తులతో నింపినచో జవాబు పత్రం మూల్యాంకనం చేయబడదు.
6. ఒకే ప్రశ్నకు ఒకటి కంటె ఎక్కువ జవాబు నింపినా, దిద్దినా **OMR** పత్రం మూల్యాంకనం చేయబడదు.
7. నిర్ణీత కాలవ్యవధిలో జవాబులు పూర్తిచేసి **OMR** పత్రం ఇన్విజిలేటర్‌నకు ఇవ్వాలి.

---

ఈ క్రింది పద్యాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు తగు జవాబులు గుర్తించుము. (Q. No. 1-4)

మునుమును బుట్టినాకు నొక ముద్దుల పట్టీ, యతండు పుట్టియే
డెనిమిది నాళ్ళపాటిగలడింతియ, పూరియు మేయనేరడే(
జని, కడుపార జన్నుడిపి చయ్యనవచ్చెద, నన్ను(బోయిర
మ్మని సుకృతంబు గట్టికొనవన్న ! దయాగుణముల్లసిల్లగన్.

1. 'ఇంత గడ్డి అయిన తినలేడు' - అనే భావం వచ్చే పద్య పాదం గుర్తించుము.
   (1) జని కడుపార జన్నుడిపి చయ్యన వచ్చెద. నన్ను బోయిర
   (2) ఏడెనిమిది నాళ్ళపాటి గలడింతియ పూరియుమేయనేరడే
   (3) మునుమును బుట్టినాకు నొక ముద్దులపట్టీ యతండు పుట్టియే
   (4) రమ్మని సుకృతంబు గట్టి కొనవన్న ! దయాగుణముల్లసిల్లగన్ !

2. తాను ఇంటికి పోయి రావడానికి అనుమతిని గోవు ఎవరిని అడిగింది ?
   (1) సింహమును (2) ఆవును (3) దూడను (4) పులిని

3. "దయాగుణముల్లసిల్లగన్" – అనే పదానికి సమానార్థక భావాన్నిగుర్తించండి.
   (1) మునుమును ముద్దులపట్టీ పుట్టాడు (2) ఏడెనిమిది నాళ్ళ పాటి గలవాడు
   (3) సుకృతం కట్టుకొనుము (4) కరుణరసం ఉప్పొంగునట్లుగ

4. ముద్దులపట్టీ, ఏడెనిమిదినాళ్ళ పాటి గలవాడు, ఇంత గడ్డి కూడ తినలేడని పదాలను ఎవరిని ఉద్దేశిస్తూ వాడాడు ?
   (1) పులిని (2) దూడను (3) ఆవును (4) చిరుతను

5. "నా ? జోరీగ మధువ్రతేంద్ర మగునా ? నత్తెన్ము పంచాస్యమౌ !
   ఈ పాదము తరువాత వచ్చే పాదము గుర్తించండి.
   (1) రాజౌనా ఘనలోభి దుర్జనుడు భర్గా ! పార్వతీ వల్లభా
   (2) గాజుంపూసయనర్ఘ రత్నమగునా ? కాకంబురాయంచయౌ
   (3) నా ? జిల్లేడు సురావనీజమగునా ? నానాదిగంతంబులన్
   (4) భృత్యుండాతడు మూడు లోకములలో (బెంపొందు సర్వేశ్వరా !

6. "పగగొన్న, పగ పల్కక, మార్కొనక కడుంయుండగవచ్చునే ? " –
   ఈ పదాలను సరియైన క్రమంలో పద్యపాదంగా ఉన్న దానిని గుర్తించండి.
   (1) పగ పగగొన్న పల్కక మార్కొనకయుండగవచ్చునేకడుం
   (2) పగగొన్న మార్కొనక పల్కక కడుంయుండగవచ్చునే
   (3) మార్కొనక పగగొన్న పగ కడుంయుండగవచ్చునే
   (4) పగ ? పగగొన్న మార్కొనక పల్కకయుండగవచ్చునే ? కడుం

7. ఒక పద్యానికి భావం రాసేటప్పుడు సంబోధనతో ప్రారంభించాలి. అలాగే ఏ విధినైన జక్కబడుటెంతయు నొప్పు(జు మీజనార్ధనా !" ఈ పద్యపదానికి భావం ఏ పదంతో ప్రారంభించాలో గుర్తించండి.
   (1) ఏ విధినైన (2) చక్కబడు (3) జనార్ధనా ! (4) ఎంతయునొప్పు

8. 'రంగదరాతి భంగ..... కరుణాపయోనిధీ' – పద్యములోని "తమఃపతంగ, పరితోషితరంగ, దయాంతరంగ".
   - పాదమునకు సరియైనభావం గుర్తించుము.
   (1) భద్రగిరి పైకొలువున్న స్వామి ! దయాసముద్రుడా
   (2) సీతాదేవి హృదయమనెడి పద్మానికి తుమ్మెద వంటివాడవు
   (3) కష్టాలనే కారు చీకట్లను తొలగించే సూర్యుడవు. సంతోషమనెడి అలలతో నిండిన కరుణ గల హృదయంగలవాడవు
   (4) యుద్ధరంగంలో శత్రువులను సంహరించగలవాడవు గరుడుడు వాహనంగ గలవాడవు.

**ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు గుర్తించండి. (Q. No. 9-12)**

మన దేశపు స్త్రీల విద్యాభివృద్ధికి బాల్య వివాహములు ప్రతిబంధకముగా నున్నవి. వానిని రూపుమాపవలెను. మీరు లక్ష్మీపూజ చేయుదురు. మీ బిడ్డలకు లక్ష్మీ ప్రసన్నత లేదు. సరస్వతి ప్రసన్నత అసలు లేదు. లక్ష్మీయన వేరేలేదు. సరస్వతియన వేరే లేదు. స్త్రీ శక్తి స్వరూపము. కాని స్వశక్తి చేత స్త్రీ లక్ష్మియు, సరస్వతియు కావచ్చును. కానియట్టి శక్తి యిప్పుడు మీలో స్తంభించినది. ఎట్టి సాహసకార్యములనైన చేయవలసిన మీరిప్పుడు బిడియమునకును, బీతికి దనమునకును గుఱియై యశక్తలై పోయినారు. సీత సావిత్రి మున్నగు విదుషీమణులిట్టి బిడియమును పిఱికి దనమును కలిగియున్నచో నట్టి ప్రసిద్ధములైన కార్యముల చేయగలిగెడి వారేనా ?

9. సరోజినీదేవి తన ఉపన్యాసములో వేటిని రూపుమాపవలెనన్నారు ?
(1) విద్యాభివృద్ధి (2) బాలికలకు విద్య (3) బాల్య వివాహములను (4) ఆటపాటలను

10. ఎటువంటి శక్తి నేటి స్త్రీలలో లోపించినది ?
(1) స్వశక్తి (2) పరాశక్తి (3) ఆలోచనాశక్తి (4) అవగాహనాశక్తి

11. పై పేరానుసరించి ప్రసిద్ధములైన కార్యములను చేసిన వారెవరు ?
(1) అనసూయ, సావిత్రి (2) సీత, అరుంధతి (3) సీత, సావిత్రి (4) సీత, అనసూయ

12. స్త్రీలు అశక్తలై పోవడానికి గల కారణాలేమిటి ?
(1) బిడియానికి, సాహసానికి గుఱియవడం వలన (2) బిడియానికి, సంకోచానికి గుఱియవడం వలన
(3) బిడియానికి, పిఱికి దీనానికి గుఱియవడం వలన (4) బిడియానికి, ఆతృతకు గుఱియవడం వలన

**ఈ క్రిందనివ్వబడిన ఆత్మకథను చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానం గుర్తించండి. (Q. No. 13-14)**

**ఆత్మకథ**

నేను మనుమసిద్ధికి మంత్రిగా, ఆస్థానకవిగా ఉన్నాను. నాచే రచింపబడిన నిర్వచనోత్తర రామాయణం మనుమసిద్ధికి అంకితం ఇచ్చాను. మహాభారతం 15 పర్వాలు రచించి హరిహర నాథునికి అంకితం ఇచ్చాను. నా శైలిలో నాటకీయత ఉంటుంది. తగిన విధంగా రసపోషణ చేయగలడాన్ని రసాభ్యుచితబంధం అంటారు. దానిలో నేను సిద్ధహస్తుడని పేరొందినాను. కేతనాది కవులకు ప్రేరణగా నిలిచాను కాబట్టి కవిబ్రహ్మయని, ఉభయకవి మిత్రుడని పేరొందినాను. కవిత్రయంలో ద్వితీయుడైనా అద్వితీయునిగా పేరొందినాను.

13. తిక్కన రచనా విధానంలో ప్రసిద్ధంగా కనిపించేదేది ?
(1) రసాభ్యుచిత బంధం (2) నానారుచిరార్థ సూక్తి
(3) అక్షరరమ్యత (4) సూక్తివైచిత్రి

14. హరిహరనాథునికి అంకితమిచ్చిన గ్రంథమేది ?
(1) రంగనాథ రామాయణం (2) మహాభారతం
(3) నిర్వచనోత్తర రామాయణం (4) భాస్కర రామాయణం

**ఈ క్రింది ఉపన్యాసం చదివి 15, 16 ప్రశ్నలకు జవాబులు రాయండి.**

విద్యార్థులారా ! మీరందరూ మీ మాతృభాష తెలుగుపై మక్కువ పెంచుకోండి. మాతృభాష తెలుగు రానివారితో తప్ప, ఇతరులకు తెలుగు తెలిసిన వారికి తెలుగు భాషలోనే ఉత్తరాలు రాయండి. తెలుగులోనే సంభాషించండి. ఆంధ్రగ్రంథములనే చదవండి. స్వభాషా పత్రికలను ఆవల పారేయకుండా తప్పనిసరిగా చదవడానికి ప్రయత్నించండి.

15. ఈ ఉపన్యాసం ఏ అంశానికి ప్రాధాన్యతనిస్తోంది ?
(1) తెలుగులో మాటాడడం (2) ఉత్తరాలు రాయడం
(3) పుస్తకాలు చదవడం (4) తెలుగు భాషను కాపాడుకోవడం

16. ఉపన్యాసకుడు ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నాడు ?
(1) రచయితలు (2) విద్యార్థులు (3) విదేశీయులు (4) విలేకరులు

**ఈ క్రింది గేయం చదివి, 17, 18 ప్రశ్నలకు తగిన జవాబులను గుర్తించుము.**

వెన్నెలలు కురిపిస్తూ,
విరజాజులు కుప్పలుగ పోస్తూ,
మంచు కుప్పలుగపోస్తూ
మనసులో సంతసం కురిపిస్తూ
శివుని నాట్యం సాగింది.
అలలు కదిలినట్లుగా,
గాలికి ఆకులు కదిలినట్లుగా
చిరుగాలికి తామరపూలు కదిలినట్లుగా
తెరలపై చిత్రాలు పరిఢవిల్లినట్లుగా
శివుని నాట్యం సాగింది.

17. శివుని నాట్యం వల్ల కలిగిన భావన ఏది.
(1) విచారం (2) దుఃఖం (3) ఆనందం (4) కోపం

18. సరసిజములు ఏమి చేస్తున్నాయి ?
(1) కదులుచున్నవి (2) ముడుచుకొనుచున్నవి (3) విరియుచున్నవి (4) వాలుచున్నవి

**క్రింది లేఖను చదవి 19, 20 ప్రశ్నలకు తగిన జవాబులు గుర్తించండి.**

లేఖ

కాకినాడ
20-11-17

ప్రియమైన మిత్రుడు కుమార్‌నకు,

ఉభయకుశలోపరి. సామాన్య కుటుంబం నుంచి ఉన్నత స్థానానికి ఎదిగిన మహాపురుషుడు శ్రీ అబ్దుల్ కలాం. ఆయన స్వీయచరిత్ర మాకు పాఠ్యాంశంగా పెట్టారు. అది నాకు ప్రేరణ కలిగించింది.

గురుశిష్య సంబంధం అత్యంత పవిత్రంగా భావించారు కలాంగారు. గురువులకు ఆయనంటే చాలా ఆదర్శం. తెలివి తక్కువ విద్యార్థి తెలివైన గురువు నుంచి నేర్చుకునే దానికన్న, తెలివైన విద్యార్థి చెడ్డ ఉపాధ్యాయుని ద్వారా ఎక్కువ నేర్చుకుంటాడు. అనే ప్రేరణ పొందాడు. అంతేగాక విజయ సాధనలో కోరిక, నమ్మకం, ఆశ పెట్టుకోవడం ప్రధానమని గురువు సోలోమన్ అన్నాడు. అంతేగాక తండ్రి విశ్వాసంతో నువ్వు నీ విధిని కూడా తిరిగి రాయగలవు అని ప్రేరేపించారు. ఇలాంటి సత్పురుషుల జీవిత చరిత్రలే మనకు ఆదర్శం కావాలి. అవే మనము చదవాలి. నీవును చదువుతావని ఆశిస్తున్నాను.

కుమార్
9వ తరగతి
ప్రభుత్వ పాఠశాల, ఏలూరు.

ఇట్లు
మాధవుడు
కాకినాడ

19. ప్రేరణ కలిగించడానికి కలాంకు తండ్రి ఏమని చెప్పాడు ?
(1) విశ్వాసంతో నువ్వు నీ విధిని కూడ తిరిగి రాయలేవు.
(2) అతి విశ్వాసంతో నువ్వు నీ విధిని తిరిగి రాయవు.
(3) విశ్వాసంతో నువ్వు నీ విధిని కూడా తిరిగి రాయగలవు.
(4) విశ్వాసంతో నువ్వు నీ విధిని మాత్రం తిరిగి రాయలేవు.

20. జీవితంలో విజయం సాధించాలంటే వేటిపై పట్టు సాధించాలి ?
(1) నమ్మకం, పట్టుదల, అవిశ్వాసం (2) కోరిక, నమ్మకం, ఆశపెట్టుకోవడం
(3) కోరిక, అతివిశ్వాసం, అవిశ్వాసం (4) కోరిక, అపనమ్మకం, విశ్వాసం

క్రింది కథను చదివి 21, 22 ప్రశ్నలకు తగిన జవాబులు గుర్తించండి.

కథ
**ధర్మోరక్షతి రక్షితః**

ఆహారానికై అడవికి వెళ్ళిన ఒక గోవుకు పులి తారసపడి చంపబోతుంది. అప్పుడు గోవు పులి మనసు కరిగేటట్టు కొన్ని సత్య ప్రమాణాలు చేసి, ఇంటికి వచ్చి బిడ్డకు పాలిచ్చి, తగు బుద్ధులు చెప్పి మరలా అడివికి వెళ్ళి పులిని తనను ఆహారంగా స్వీకరించమని కోరుతుంది. ఆవు సత్యసంధతకు క్రూరమైన పులి మనస్సు మారి చంపలేకపోయింది.

21. గోవు, తనకు ఇంటికి వెళ్ళే అవకాశం ఇచ్చిన పులి ఆకలి తీర్చాలి. తన బిడ్డ ఆకలి కూడా తీర్చాలి. ఇద్దరి ఆకలి తీరాలంటే గోవు ముందుగా ఎవరి ఆకలి తీర్చాలి ?
(1) పులి ఆకలి (2) యజమాని ఆకలి (3) బిడ్డ ఆకలి (4) తన ఆకలి

22. "అసత్యాలు మాట్లాడకు. అక్కరకు రానివారితో కలిసి ఉండవద్దు"
అని నీతి వాక్యాలు ఎవరు ఎవరితో అన్నారు ?
(1) పులి గోవుతో (2) గోవు పులితో (3) బిడ్డ గోవుతో (4) గోవు బిడ్డతో

<u>స్వాగతం</u>

**నేడే విచ్చేయండి !** **అద్భుత ప్రదర్శన**

**శ్రీకృష్ణరాయబారము**

ప్రపంచ శాంతి స్థాపనకు ఇతిహాసాలలోనే పునాదిగా నిల్చిన కౌరవ పాండవుల కథ. పూర్తి నాటకం.
* మొదంబందుట గల్గు కౌరవులు నేయుంబొంది శ్రీనొందినన్
* పగయగలిగెనేని పాయున్న యింటిలో
* వాక్యమ్ముల పద్ధతి నెరుగుందు

మొదలైన గొప్ప పద్యాలతో ఈ నాటకం ప్రదర్శింపబడుతుంది.

ఉచిత ప్రదర్శన **ది 13-11-17 రాత్రి : 9 గం||లకు**


**బళ్ళారి రాఘవ కళాసమితి - అమరావతి** **స్త్రీలకు ప్రత్యేక స్థలము కలదు**

23. "కౌరవులు మేము కలసిమెలసి ఉండి రాజ్య సంపద పంచుకుంటే ఉభయులకు మంచిది" ధర్మరాజు మాటలుబట్టి ఆయన ఏమి కోరుకుంటున్నాడు ?
(1) యుద్ధం (2) విరోధం
(3) శాంతి (4) అర్ధరాజ్యం

24. "విరోధమంటూ ఏర్పడితే పామున్న ఇంటిలో కాపురమున్నట్లే" అని ధర్మరాజు అన్నాడు కదా ! అంటే ఆయన మాటల్లోని ఆంతర్యం
(1) ఎక్కువ కాలం ఎవరితో విరోధం ఉండకూడదు.
(2) ఎక్కువ కాలం ఒర్పుతో ఉండకూడదు.
(3) ఎక్కువ కాలం స్నేహంగా ఉండకూడదు.
(4) ఎక్కువ కాలం అదర్మంగా ఉండకూడదు.

25. "వాక్యమ్ముల పద్ధతి తెల్సినవాడవు" అని దర్మరాజు శ్రీకృష్ణునితో అన్నాడు. వాక్యముల పద్ధతి అనగా
(1) పోరాడే విధానం (2) మాట్లాడే విధానం
(3) ఆలోచనా విధానం (4) పరిపాలనా విధానం

క్రింది కార్టూనును పరిశీలించండి. **(Q. No. 26-27)** ప్రశ్నలకు జవాబులు రాయండి.




26. వక్త ఎందుకు ఆశ్చర్యపోయాడు
    (1) సభలో ప్రేక్షకులు లేనందుకు
    (2) ప్రేక్షకుడు తెలుగును ఇంగ్లీషులో మాట్లాడినందుకు
    (3) మైకు పనిచేయనందుకు
    (4) సభాధ్యక్షుడు హాజరుకానందుకు

27. ఉపన్యాసకుని పేరు ఏమిటి ?
    (1) నరసింహారావు
    (2) గోపాలరావు
    (3) నారాయణరావు
    (4) జంఘాల శాస్త్రి

28. "సోదరీమణులారా ! మన దేశపు స్త్రీల విద్యాభివృద్ధికి బాల్య వివాహాలు ప్రతిబంధకంగా ఉన్నాయి. మీ బిడ్డలకు లక్ష్మీప్రసన్నత, సరస్వతీ ప్రసన్నత లేవు. మీ శక్తిని మీరు గుర్తించండి !" అంటూ స్త్రీ శక్తి స్వరూపాన్ని తన ఉపన్యాసంలో తెలియజేసినదెవరు ?
    (1) కనుపర్తి వరలక్ష్మమ్మ
    (2) శారద
    (3) సరోజినీదేవి
    (4) పద్మావతీదేవి

క్రింది కవితను చదవండి. **(Q. No. 29-30)**

**కవిత**

స్విట్జర్లాండులో ఒక రోజు
కారులో వెళుతూ చూసాను
సైకిలు దిగిన అమ్మాయి
చక చక నడిచి వచ్చింది
రోడ్డుమీద పడి ఉన్న కాగితం తీసి
చెత్త కుండీలో వేసింది సైకిలు ఎక్కి వెళ్ళింది.
క్రమత, సమత కలిగినప్పుడే
క్రమశిక్షణ అలవడుతుందనిపించింది.

29. పరిశీలించడంలో క్రమం, సమన్వయం ఉంటే మనకు ఇది తప్పక ఏర్పడుతుందని జిడ్డు కృష్ణమూర్తి వివరించారు.
    (1) ఆలోచించడం
    (2) మాట్లాడటం
    (3) క్రమశిక్షణ
    (4) రక్షణ

30. రచయిత తన మిత్రునితో కారులో వెళ్తున్నప్పుడు ఓ అమ్మాయి సైకిల్ మీద వెళ్తూ ఆకస్మాత్తుగా దిగి రోడ్డుమీద ఉన్న కాగితం తీసి చెత్తకుండీలో వేసింది. ఈ సంఘటన జరిగిన దేశం
    (1) జపాన్ (2) అమెరికా (3) భారతదేశం (4) స్విట్జర్లాండ్

## భాషాంశాలు

31. **సంపద** ఉన్నా గర్వపడకూడదు. (అర్థం గుర్తించుము)
   (1) కలిమి (2) లేమి
   (3) కూరిమి (4) మంచి

32. త్రాచు **పాము** చాలా ప్రమాదకరం. (పర్యాయ పదాలు గుర్తించుము)
   (1) పాము, భూరుహం (2) భృంగం, ఫణి
   (3) ఫణి, భుజంగం (4) భుజంగం, భ్రమరం

33. **పంచాస్యం** – అడవికి రాజు. (వ్యుత్పత్త్యర్థం గుర్తించండి)
   (1) వెడల్పైన ముఖం గలది (2) సన్నని ముఖం గలది
   (3) గంభీరమైన ముఖం గలది (4) ఐదు ముఖాలు కలది

34. **నారి**ని వివాహ మాడుటకు శ్రీరాముడు **నారి** సారించెను. (నానార్థాలు గుర్తించండి)
   (1) పడతి, విల్లు (2) పడతి, బాణం
   (3) స్త్రీ, వింటినారి (4) నరుడు, వింటినారి

35. మీ బిడ్డలకు లక్ష్మీ ప్రసన్నత ఉంటుంది. (వికృతి పదం గుర్తించండి)
   (1) లక్ష్మి (2) లక్ష
   (3) లచ్చె (4) లచ్చి

36. ఆమె కడు **పేదరాలు** (విడదీసిన రూపం గుర్తించండి)
   (1) పేద + రాలు (2) పేద + అరాలు
   (3) పేద + ఆలు (4) పేదర + ఆలు

37. **గంగానది** చాలా పవిత్రమైనది. (సమాస పదం గుర్తించండి)
   (1) సంభావన పూర్వపద (2) ఉపమాన పూర్వపద
   (3) విశేషణ పూర్వపద (4) రూపక

38. **తనయుండ**త్యనురాగముం..... అనే పద్యపాదంలో గీత గీసినది ఏ గణం ?
   (1) భ గణం (2) ర గణం
   (3) స గణం (4) య గణం

39. న, జ, భ, జ, జ, జ, ర – గణములు గల పద్యమేది ?
   (1) మత్తేభం (2) శార్దూలం
   (3) ఉత్పలమాల (4) చంపకమాల

40. వాక్యాలకు బింబ ప్రతిబింబత్వం ఉంటే ఏ అలంకారం ?
   (1) దృష్టాంత (2) రూపక
   (3) ఉత్ప్రేక్ష (4) అర్థాంతరన్యాస